సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 158 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 27-08-2026

## అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ పాలనలో 'అన్యమత ప్రదేశ్'గా మార్చారు



- వైసీపీ పాలనలో హిందూ ఆలయాలు, విగ్రహాలపై దాడులు జరిగాయన్న భానుప్రకాశ్ రెడ్డి
- సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు ఎవరు యత్నించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిక
- విజయసాయి ఆరోజే సనాతన ధర్మం గురించి మాట్లాడి ఉంటే బాగుండేదని వ్యాఖ్య

వైసీపీ అధినేత జగన్ పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో, ధాన్యంతో అలరారే 'అన్నపూర్ణ' వంటి ఆంధ్రప్రదేశ్‌ను మిగతా 2లో

## ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు
# అత్యధిక ప్రాధాన్యం


**జనవరి 1 నుంచి సంజీవని సేవలు: సీఎం చంద్రబాబు**

- మదర్ థెరిసా నిస్వార్థ సేవలను మననం చేసుకుందాం
- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
- వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2027, జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.
- బుధవారం రాజధాని అమరావతిలో వైద్య ఆరోగ్య సేవలు, సంజీవని ప్రాజెక్ట్ సేవలపై ఆయన సమీక్షించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో అమలు చేసిన ప్రాజెక్ట్ ఫలితాలను ఆధారంగా చేసుకుని కార్యాచరణ రూపొందించాలని వారికి సీఎం సూచించారు



2027, జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. బుధవారం రాజధాని అమరావతిలో వైద్య ఆరోగ్య సేవలు, సంజీవని ప్రాజెక్ట్ సేవలపై మిగతా 2లో

## 'చంద్రబాబు సంపద సృష్టి అంటే ఇదేనా?'



- ఏపీలో మద్యం ఏరులై పారుతోందని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.
- ప్రీమియం లిక్కర్ బ్రాండ్‌లకు సైతం తలుపులు తెరిచి మరీ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని మండిపడ్డారు.

తిరుపతి: ఏపీలో మద్యం ఏరులై పారుతోందని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రీమియం లిక్కర్ బ్రాండ్‌లకు సైతం తలుపులు మిగతా 2లో

## నేపాల్‌లో వరద విలయం.. 105 మంది భారతీయులు గల్లంతు

- టిబెన్ నుంచి వచ్చిన భారీ వరదలు నేపాల్‌లో పెను విలయాన్ని సృష్టించింది.
- భోటెకోషి నది ఉద్ధృతంగా ప్రవహించడంతో నువాకోట్, ధాదింగ్ జిల్లాల్లో భారీ నష్టం జరిగింది.ఇప్పటివరకు కనీసం 8 మృతదేహాలను గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు



టిబెన్ నుంచి వచ్చిన భారీ వరదలు నేపాల్‌లో పెను విలయాన్ని సృష్టించింది. భోటెకోషి నది ఉద్ధృతంగా ప్రవహించడంతో నువాకోట్, మిగతా 2లో

## భారత్ ధర్మశాల కాదు.. దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
- అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.



2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను మిగతా 2లో

## తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'



- తెలంగాణకు అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రూ.22 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

భారతదేశ యువశక్తికి సరైన క్రీడా సదుపాయాలను, అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పించి.. వారిలోని శక్తిసామర్థ్యాలకు పదునుపెట్టడంతో పాటుగా వారికి క్రీడా రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోంది. అందుకోసం గత 12 ఏళ్లుగా వివిధ కార్యక్రమాలతోపాటు పథకాలను తీసుకొచ్చింది. 'ఖేలో ఇండియా' కార్యక్రమం ద్వారా.. దేశంలోని యువ క్రీడాశక్తిని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా.. 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్', 'ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్', 'ఖేలో ఇండియా పారా గేమ్స్', 'ఖేలో ఇండియా వింటర్ గేమ్స్', మిగతా 2లో

## గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా
# చర్యలు తీసుకోండి

**ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

- సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు.
- బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.
- కోదాడ బస్సు ప్రమాద స్థలాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ పరిశీలించారు.
- బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 12 మంది గాయపడ్డారని తెలిపారు.



సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు. బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా 2లో

## గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరు



- గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.
- ఎల్ నినోపై అసెంబ్లీలో చర్చ పెడితే ఇంట్లో పడుకున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి అభూతకల్పనలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినోపై అసెంబ్లీలో చర్చ పెడితే ఇంట్లో పడుకున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి అభూతకల్పనలు మిగతా 2లో

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా
# చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు

**తీవ్రకరువులో కుంభకర్ణుడి మాదిరిగా చంద్రబాబు తీరు**

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్
- 28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన
- చంద్రబాబు మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన



కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కరవు భయంకంమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ మిగతా 2లో

## యువత ఆశలు, లక్ష్యాలను తెలుసుకోవడం
# నాయకులకు అవసరం



- జెన్ జీ యువతతో సమావేశాలు.. కోటంరెడ్డిపై నారా లోకేశ్ ప్రశంసలు
- ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి
- యువతో జరిగే ఇలాంటి కార్యక్రమాల కోసం తాను కూడా ఎదురు చూస్తున్నానన్న మంత్రి
- లోకేశ్ ఆలోచనల నుంచే తాను ప్రేరణ పొందానన్న కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'జెన్ జీ' యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం పట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం మిగతా 2లో

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే..
# రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

**ప్రభుత్వమే కబ్జాదారుగా మారింది: హరీశ్‌రావు ఆగ్రహం**

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు



నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని కూకట్‌పల్లిలో మిగతా 2లో


సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక



# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా







ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.





2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రోటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:

ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**ప్యాపిలి ఆగస్టు 26 (సీమ కిరణం న్యూస్) :** మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్యాపిలిలో ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఖాజీ అఫిజ్ మహబు ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, కరుణ వంటి విలువలను ప్రజలకు చాటిచెప్పారు. ర్యాలీలో చిన్నారులు, యువకులు, మత పెద్దలు పాల్గొన్నారు. ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పలుచోట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజీ అఫిజ్ మబుఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందించాలని కోరారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా కొత్త ఈద్గాలో ఏర్పాటుచేసిన విందులో పెద్ద సంఖ్యల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై మహిళలకు అవగాహన



**డోన్ టౌన్, ఆగస్టు 26,(సీమ కిరణం న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ డిఎస్పీల ఆదేశాల మేరకు డోన్ శక్తి టీం పట్టణ ఎస్సై నరేంద్రనాథ్ ఆధ్వర్యంలో కొండపేట, నీళ్ల ట్యాంక్ దగ్గర మహిళలకు శక్తి యాప్ గురించి వివరిస్తూ ప్రస్తుతం మహిళల పై సమాజంలో జరిగే అత్యాచారాలు, మహిళల పట్ల ఇతరుల దురుసు ప్రవర్తన ల గురించి వెంటనే క్రింది నంబర్లకు 112 లేదా 100 కు ఫోన్ చేసి తెలపవచ్చునని, బాల్యవివాహాలు చేస్తున్నట్లుగా తెలిసినా 1098కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఏపీకే ఫైల్స్ మరియు ఫేక్ మెసేజ్లు వంటి సైబర్ నేరాలకు 1930 నెంబర్ కు సమాచారం ఇవ్వవలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , మరియు శక్తి టీం మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# గూడూరులో కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన







**గూడూరు, ఆగస్టు 26 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా గూడూరు పట్టణంలో నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గూడూరు ఎస్ఐ రాజా కుళ్లాయప్ప ఆధ్వర్యంలో నూతన చట్టాలపై ప్రజలకు వివరించారు. నూతన క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యమైన అంశాలు, ప్రజలు తెలుసుకోవాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు గూడూరు ఎస్ఐ రాజా కుళ్లాయప్పతో పాటు ఏఎస్ఐ నర్సింహులు, కానిస్టేబుళ్లు శ్రీరామ్, అశోక్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ గట్టుపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి







**కర్నూలు క్రైమ్, ఆగస్టు 26, (సీమకిరణం న్యూస్):** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి ఆధ్వర్యంలో జగన్నాథ గట్టు సమీపంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించేందుకు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వాహనదారులపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కర్నూలు తాలూకా పోలీసులు సూచించారు.

# వాకింగ్.. టైమింగ్!



నడకను మించిన వ్యాయామం లేదు. నిత్యం కనీసం 8వేల అడుగులైనా వేస్తే.. ఆరోగ్యానికి ఎంతో మేలు. కానీ, ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లడం అందరికీ సాధ్యంకాదు. అలాంటివారు సాయంత్రపు నడకను ఎంచుకుంటారు. అయితే.. ఉదయపు వ్యాయామం మంచిదా? సాయంత్రం వాకింగ్ బెటరా? అన్న అనుమానం చాలామందిని తొలుస్తూ ఉంటుంది. అందుకే, ఏ సమయంలో నడక సాగిస్తే ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలుసుకుందాం.

### మార్నింగ్ వాక్‌తో..

తెల్లవారుజామున నడక.. శారీరక, మానసిక ప్రయోజనాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పార్కుల్లో, ప్రశాంతమైన వాతావరణంలో వాకింగ్ చేయడం.. మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. ఉదయాన్నే శరీరానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందితే.. రోజంతా హుషారుగా గడుస్తుంది. మనసు ప్రశాంతంగా ఉండి.. మనిషిలో సృజనాత్మకత పెరుగుతుంది. అది.. పనిపై అనుకూల ప్రభావం చూపుతుంది. జీవక్రియల రేటు పెరిగి.. బరువు కూడా తగ్గుతుంది. మార్నింగ్ వాక్ వల్ల శరీరంలోని కొవ్వు కరిగి.. శక్తిగా మారుతుంది.

### సాయంత్రం నడకతో..

రోజంతా పనిచేసి అలసిపోయిన వారు.. సాయంత్రపు నడకతో రిలాక్స్ అవుతారు. పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. గాఢమైన నిద్ర పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి సాయంత్రం నడక మంచి ఫలితాలను అందిస్తుంది. రాత్రి భోజనం తర్వాత ఓ 10 %-% 15 నిమిషాలు నడిస్తే.. జీర్ణ సమస్యలు కూడా దూరం అవుతాయి.

### ఏది బెస్ట్ టైమ్?

నిజానికి ఉదయం నడిచినా.. సాయంత్రం నడిచినా ఆరోగ్యానికి మేలే! కాబట్టి.. మీకు అనువుగా ఉన్న సమయాన్నే వాకింగ్ కోసం ఎంచుకోండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# సత్య చెప్పిన గీత!



జయ జయ ధ్వానాలు.. పూల వానలు.. దేవతలు వెలిగించిన దీపాల వరుసలు.. విజయ దరహాసంతో సత్యాకృష్ణులు. నరకాసుర సంహారం జరిగింది. దీపావళి పుట్టింది. సత్యాదేవి విక్రమ పరాక్రమాలను శ్రీకృష్ణుడితోపాటు లోకమూ సంభ్రమాశ్చర్యాలతో తిలకించింది. అతి సుకుమారి అయిన శ్రీకృష్ణుడి ప్రియసఖి అలవిగాని రాక్షసులను అలవోకగా మట్టుబెట్టింది. ఈ సన్నివేశానికి ముందు సత్య వేరు, తర్వాతి సత్య వేరు! కన్నయ్య ప్రణయ రాణిగా పరిచయమున్న ఆమె వీరనారిగా వెలిగిన సందర్భమది. గరుత్మంతుడి మీద నిలబడి వింటినారిని సంధించిన ఆమె నారీలోకానికి సాటిలేని సూచనలు చేసింది. కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడు మానవాళికి గీతను బోధిస్తే, ఈ యుద్ధక్షేత్రంలో సత్యాదేవి మహిళామణులకు మన్నికైన సంగతుల్ని నేర్పింది. రణరంగానికి వెళ్లడం నుంచి విజయంచేజిక్కించుకునేంత వరకూ ఆమె వేసిన ప్రతి అడుగూ ఓ పాఠమే! యుద్ధం ఎప్పుడూ కఠినంగానే ఉంటుంది. సత్య కాలమైనా.. సత్యా కాలమైనా. అప్పుడూ ఇప్పుడూ విజయానికి శక్తి ఒక్కటే చాలదు, యుక్తి కూడా ఉండి తీరాల్సిందే. గెలుపు పొందాలంటే ఎంత శ్రద్ధతో శ్రమించి పనిచేస్తామో అంతే ప్రశాంతంగా దాన్ని కొనసాగించాలంటుంది సత్యగీత. మనసైన వాడిని మనువాడటమే కాదు, మనవాడిని చేసుకోవడమూ మనసున పట్టాలంటుంది. స్త్రీగా సుందర సుకుమార సౌరభాలు ఎంత అవసరమో, ధీర వీర గుణసమూహాలూ అంతే అవసరం అంటుంది. అలాగని మనమేం రుద్రకాళిలా భద్రకాళిలా కనిపించనక్కర్లేదు. అవసరమైన చోట అనితరమైన శక్తిని అనుసంధానం చేస్తే సరి! దుర్గమ్మ చేసింది అదే%ౌ% సత్యమ్మ చేసిందీ అదే%ౌ% నేటి ప్రతి అమ్మా చేయాల్సిందీ కచ్చితంగా అదే!!

**మెప్పించి ఒప్పించి**

ఓ క్లిష్టమైన పనిలో ముందడుగు వేసే ముందు మనకు దగ్గరి వాళ్లు తప్పకుండా అందులో కష్టనష్టాలను చెబుతారు. ఇప్పుడు ఆ పనిచేయడం అంత అవసరమా అన్న సందేహాన్నీ వెలిబుచ్చుతారు. సాక్షాత్తూ కృష్ణపరమాత్మ కూడా సత్యాదేవి యుద్ధరంగానికి వస్తానంటే అలాగే చెప్పాడు. 'సత్యా యుద్ధ రంగమంటే ఏం అనుకున్నావు. పువ్వుల మీద వాలే తుమ్మెదల ఝుంకారాలు కాదు, భయంకరమైన ఏనుగుల ఘీంకారాలు వినిపిస్తుంటాయక్కడ. అక్కడ కనిపించేవి పిల్లగాలికి తామరపువ్వుల మీద రేగే పుప్పొడి రేణువులు కాదు, వేగంగా పరిగెత్తే గుర్రపు డెక్కల చివరల నుంచి లేచిన దుమ్ము దుమారాలు. ఆ చోటంతా శూలాలూ, ఖడ్గాలూ, రాక్షసులూ. సుకుమారీ నువ్వెక్కడ, ఆ రణరంగం ఎక్కడ? నేను ఇప్పుడే వచ్చేస్తానుగా%ౌ% ఉండు' అంటాడు కృష్ణుడు. భామ వదలదు. అన్ని చెప్పాడని భయపడదు. తనను వద్దన్నాడని చిన్నబుచ్చుకోదు. ప్రాణ సఖుడికి మరింత దగ్గరగా చేరుతుంది. భుజం మీద గడ్డం ఆన్చి ఆయనకు మాత్రమే వినిపించేలా%ౌ% 'దానవులు ఉంటేనేం%ౌ% రాక్షస సమూహాలు ఉంటేనేం%ౌ% శత్రు దుర్భేద్యమైన కోటల్లాంటి మీ భుజాల వెనుక నేనుంటే%ౌ% నాకేం భయం' అన్నది. కాస్త పక్కకు జరిగి రెండు చేతులూ జోడించి నమస్కరించింది. ఆ మాటలకు కృష్ణుడు తబ్బిబ్బయ్యాడు. అభిమానంగా ఓ చూపు చూశాడు. 'దా%ౌ% ఎక్కు' అన్నాడు పక్షీంద్రుడి వంక చూపుతూ. అదీ సత్యాసతీ సంధత!! సత్యమ్మ యుద్ధంలో తొలిమెట్టు ఎక్కింది ఇక్కడే. పెద్ద సవాళ్లు, మన వాళ్ల సలహాలు, ముందుకు వెళ్లే ఆలోచనలు.. అన్నిటినీ ఎలా నిర్వహించుకోవాలి అన్నదానికి చక్కనైన ఉదాహరణ ఈ సందర్భం.

**ఆత్మ విశ్వాసానికి ప్రతీకలా..**

నరకుడు భయంకరమైన రాక్షసుడు. పద్నాలుగు లోకాలనూ ఆక్రమించాడు. ఎంతో బలగం ఉన్నవాడు. యుద్ధం అనగానే లక్షల సైన్యాన్ని మోహరించాడు. శ్రీకృష్ణుడు పాంచజన్యం పూరించగానే వాళ్లంతా గోలగోలగా కదిలారు. ఢంకాలూ బూరలూ పెద్దపెద్ద వాయిద్యాలతో చప్పుళ్లు చేస్తూ అరుస్తున్నారు. అయితేనేం, సత్య వెరవలేదు. అవసరం అనుకున్నప్పుడు అడుగు ముందుకు వేయడమే తప్ప వెనక్కి తిరిగే లక్షణమే లేదు ఆమెకు. నరకుడు ముందుకు ఉరకడం చూసి స్వామి చేతి నుంచి ధనుస్సును అందుకుంది. యుద్ధం నేను చేస్తాగా, నీకెందుకు%ౌ% అంటూనే విలాసంగా వింటిని అందించిన కృష్ణుడే విస్తుపోయేలా శస్త్రాలు ప్రయోగించింది. తను బాణాలు సంధించడానికి ఎక్కడా ఇబ్బంది రాకుండా పొడవాటి జడను ముడివేసింది. చీర నడుముకు చుట్టింది. నగలన్నిటినీ సర్ది పెట్టింది. రాక్షస సంహారానికి స్వామి వినియోగించే మహత్తరమైన ధనువును చేతితో పట్టుకుని వంగి వింటినారిని కట్టి%ౌ% టంకారం చేస్తుంటే సాక్షాత్తూ శ్రీకృష్ణుడే విస్తుబోయి చూశాడట. ఎంత వేగంగా విల్లును పట్టుకుందో, అంతే వేగంగా అస్త్రాలు సంధించడం మొదలుపెట్టింది. ఎడమకాలు ముందు పెట్టి, కుడికాలిని వంచి పట్టి ఆమె బాణాలు వేసే తీరుకు శ్రీహరి ముగ్ధుడైపోయాడు. ప్రచండమైన వేగంతో ప్రయాణించే గరుత్మంతుడి మీద ఆమె నిలబడి శరం సంధిస్తుంటే ప్రళయ కాలపు సూర్యుడిలా కనిపించిందట. ఒక్కో అస్త్రాన్నీ మంత్రించి రాక్షసుల మీదకు వదులుతుంటే కుప్పలకొద్దీ జనం చచ్చారట. అనుకుంటూ ముక్కున వేలేసుకున్నాడట నారాయణుడు. రుక్మిణమ్మ బొమ్మల పెండ్లిండ్లు చేస్తున్నదట పల్లకీలో పోయిరామ్మా%ౌ% అంటే అలసిపోతాను నావల్ల కాదు అని చెప్పే ఈ సుకుమారి రణరంగానికేల వచ్చింది. మగవాళ్లను చూస్తేనే పక్కకు తప్పుకొనే ఈ పడతి పగవాళ్లని మట్టికరిపిస్తున్నదా. బంగారపు ఉయ్యాలనెక్కమంటేనే భయమంటుందే%ౌ% ప్రచండ వేగంతో ప్రయాణించే ఈ గరుత్మంతుడి మీద ఎక్కి యుద్ధం చేస్తున్నదా%ౌ% అనుకున్నాడట పరంధాముడు. నిజంగానే%ౌ% బంగారు ఉయ్యాల ఎక్కమంటే భయం అనేంత పిరికిగా కనిపించిందీ ఆ సత్యే. ఇవాళ ఖగపతి మీద వీర విహారం చేస్తున్నదీ ఆ సత్యే. అవును అవసరాన్ని బట్టి అవతారం ఎత్తాల్సిందే! కావాలనుకున్న చోట ఆత్మవిశ్వాసంతో కనిపించాల్సిందే! సమస్యను తీర్చాలంటే తెగించి వచ్చి తెలిసిన శస్త్రాలన్నీ ప్రయోగించాల్సిందే! ఆడది అంటే అబల కాదు%ౌ% సబల అని త్రేతాయుగంలోనే నిరూపించిన సత్యభామ బాట%ౌ% రోజువారీ జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలుకీ అష్టాక్షరీ మంత్రంలా పనిచేస్తుంది.

**చెరగని ప్రశాంతత**

సత్య శ్రీకృష్ణుడితో కలిసి నరకుడి మీద యుద్ధం చేస్తున్నది. శత్రువుల నుంచీ వచ్చే బాణాల పరంపర కొనసాగుతూ ఉంది. వాళ్లు అరుస్తున్నారు. ఈవిడా గర్జిస్తున్నది. సవాళ్లు%ౌ% ప్రతి సవాళ్లు. కన్ను తిప్పే వల్ల లేదు. క్షణం ఏమరుపాటు ప్రమాదాన్ని కొని తెస్తుంది. అలాంటప్పుడు ఎవరైనా ఎలా ఉంటారు. భీకరమూర్తిలా కనిపిస్తారు. వీరత్వానికి ప్రతీకలా ఉంటారు. కానీ సత్యలో వీర, శృంగార, భయ, రౌద్ర, విస్మయ భావాలన్నీ ఒకేసారి కనిపించాయట. రౌద్రమూ, శృంగారమూ ఒకేసారి అదీ యుద్ధరంగంలో ఎలా కనిపిస్తాయి%ౌ% అన్న అనుమానం కలగడం సహజమే. కానీ ఆమెలో కనిపించాయి. తన ప్రియసఖుడితో కలిసి శత్రువు మీద యుద్ధం చేస్తున్నది. అసురుడి మీదికి ఓ అస్త్రం విసురుతున్నది. స్వామి వైపు వెనక్కి తిరిగి 'చూశారా%ౌ%' అన్నట్టు ఓ నవ్వు నవ్వుతున్నది. మళ్లీ బాణం ఎక్కుపెట్టి%ౌ% ప్రాణనాథుడిపైకి ఓ క్రీగంటి చూపు విసురుతున్నది. కోమలాంగి వీరత్వం చూసి మురారి ముచ్చట పడుతూ అలా చూస్తూ ఉండిపోయాడట. అంటుంది పోతన భాగవత పద్యం. యుద్ధం చేస్తున్న సత్యాదేవి ముద్దుల ముఖం నందనందనుడికి చంద్రబింబంలా కనిపిస్తున్నదట. నరకాసురుడికి మాత్రం మండే సూర్యుడిలా గోచరమైందట. గాలికి ఎగురుతున్న ఆమె చీరకొంగు ఆయనకు మన్మథ పతాకంలా కనిపిస్తే.. రాక్షసుడికి ధూమకేతువు (పొగతో కూడుకున్న తోకచుక్క)లా కనిపించిందట. ఆమె అటూ ఇటూ తిప్పుతూ బాణాలు వేస్తున్న విల్లు స్వామికి కాముడి వలయంలా కనిపిస్తే, రాక్షసుడికి కాలుడి భాను పరివేషంలా తోచిందట. శత్రువులకు నీరసం తెప్పిస్తూ, సొంత వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ సాగిందామె యుద్ధం. ముఖ్యమైన పనుల్లో పడి నవ్వడాన్ని మరిచిపోయే వాళ్లు తప్పకుండా గమనించాల్సిన అంశం ఇది. హడావుడిగా ఉన్నామంటూ భాగస్వామిని పక్కన పెట్టే వాళ్లు పరిశీలించాల్సిన విషయం ఇది. మనది సత్య చేసిన దానికన్నా పెద్ద యుద్ధమా! నరకాసురుడికన్నా పెద్ద ఇబ్బందా!! ఎంత ప్రశాంత చిత్తంతో పనులు చేస్తే అంత విజయం అన్నది ఇక్కడ సత్య చెప్పిన పాఠం. అవును అలాగే సత్య గెలిచింది. సత్యాకృష్ణులు గెలిచారు. నరకుడు ఓడాడు. దీపావళి వచ్చింది. ఇంతులంతా ఇదే రీతిలో సత్యగీతను పాటిస్తే%ౌ% ఇంటింటా నిత్య దీపావళే!

# ఎటమటం - మా మాటే శాసనం..










పాపం..! సర్కారోళ్లు ఏ పని పెట్టుకున్నా.. అది ఎదురు గొడుతున్నదట. కారు పార్టీ వాళ్లను ఇరుకునపెడదామని ఎన్ని ఉచ్చులు పన్నినా.. ఆఖరికి అవి హస్తం నేతల మెడకే సుట్టుకుంటున్నయట. ఈ మధ్య ఓ కాంగ్రెస్ నాయకుడు పొలిటికల్ బాంబులు.. ఆటం బాంబులు అనుకుంట చేతులనే పట్టుకొని తిరుగుతున్న విషయం ఎరుకే కదా! అటు దిరిగి ఇటు దిరిగి ఆ బాంబులు వాళ్ల సారు సీటు కిందనే పేలే మోపయ్యాయట. హస్తం గుర్తు కీలక నేత ఒకరు ఢిల్లీ పోయి 'ఈనె ఉంటే ఇందిరమ్మ పెట్టిన పార్టీ ఆగమాగమయ్యే కాడికి వచ్చి'ందని ఫిర్యాదు చేసిండట. 'మరేం జేద్దమంటవ్' అని ఢిల్లీ పెద్దలు అడగగా.. 'నాకు ఇయ్యండి. ఢిల్లీకి ఏం కావాల్నో నేనే చూసుకుంట' అని అన్నడట. ఈ మాట పెద్దలకు కూడా బాగా నచ్చడంతో.. 'టైం చూసి బొట్టుపెట్టి పిలుస్తం పో' అని ఒట్టేసి చెప్పింండ్రట. అయినా ఆ కీలక నేత కదలకుండా అక్కడే నిలబడ్డడట. దాంతో 'మా మాటే శాసనం. ఇక నువ్వే ముఖ్యనేతవు పో' అని మరోసారి ఆన పెట్టింండ్రట. ఇక అప్పటి నుంచి కీలక సారు అనుచరులు ఆగుతలేరు. 'మా సారు ముఖ్యమంత్రి అని పోస్టర్లు, బ్యానర్లు తయారు చేసి సోషల్ మీడియాల గింగిరాలు తిప్పిస్తున్నరు.

### ఎమ్మెల్యేల మొర..!

ఆ మంత్రక్క దంపతులతో ఎవరికి గండముందో తెలియక ఎమ్మెల్యేలు హడలిపోతున్నరట. ఆ మేడం, వాళ్ల సారు కలిసి ఏ నియోజకవర్గానికైనా టూర్‌కి వెళ్తే.. అక్కడి స్థానిక ఎమ్మెల్యేకు గండం పొంచినట్టేనట. వందలాది మంది కార్యకర్తలు జెండాలు పట్టుకొని ఎదురుబడి 'జై కాంగ్రెస్, జైజై అక్క దంపతులు' అంటే చాలు.. ఈ నియోజకవర్గం తమదేనని పుసుక్కున కూసేత్తరట వారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి తామే పోటీ చేస్తున్నమని చెప్పేత్తరట. ఆ మధ్య ఓ పంచాయితీకి పోలీసు స్టేషన్‌కు పోయి ఎస్ఐ సారును లేపి మరీ కూసున్నది గదా..! గా.. మంత్రి దంపతులతోనే ఈ కిరికిరి అంత. పరకాల వెళ్లినప్పుడల్లా.. 'వచ్చేసారి మా బిడ్డదే ఈ సీటు' అని ఓ కూత కూసి వత్తున్నరట వారు. ఆ మాటకు మండిన స్థానిక ఎమ్మెల్యే, ఆ దంపతులు రోడ్డు మీద కొట్టుకున్న సంగతి ఎరుకే గదా. ఈ మధ్య పాలకుర్తికి వెళ్లిన దంపతుల్లో ఒకరు వచ్చే ఎన్నికల్లో తాను ఇక్కడి నుంచే పోటీ చేస్తనని కార్యకర్తలకు చెప్పిండ్రట. ఈ మాట విన్న అక్కడి చెయ్యి పార్టీ ఎమ్మెల్యే అగ్గిమీద గుగ్గిలం అయిపోయిందట. భూపాలపల్లి పోయి 'మా అల్లుడు వస్తడు' అని అన్నరట. ఇట్లా ఎక్కడికి పోయినా.. 'మాకు చెరొకటి, మా బిడ్డకు, మా అల్లునికి ఒక్కో నియోజకవర్గం' అని పప్పు బెల్లం పంచినట్టు పంచుతుండటంతో విసుగెత్తిపోయిన ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిండ్రట. 'ముందుగా అక్క సీటు ఊడగొట్టి మమ్ముల నిమ్మళంగ ఉంచుండ్రి' అని మొరపెట్టుకున్నరట.


### ఎర్తు పెడుతున్నరా..?

'తన కిందికి కల్లు నీళ్లు తెచ్చే పనేదో చేస్తన్నడు' అని ముఖ్యనేత అనుమాన పడిపోతున్నడట. కాంగ్రెస్‌ను నడిపించే పదవి వస్తదని ఆశపడి భంగపడ్డ నేత ఉన్నడు కదా. అగో ఆయన మీదనే మన ముఖ్యనేతకు శంక ఉన్నది. అసలే రాహుల్‌గాంధీకి దోస్తని పేరున్నది. కనపడకుండా ఏదో ఎర్తు పెట్టే పనిలో ఉన్నడని ముఖ్యనేత జంకుతున్నడట. తాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకున్ని కానీ, తనది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవాల్సి వస్తోందని, ఈ మధ్య సీనియర్ నాయకుడొకరు రోడ్డు మీదికి వచ్చి నెత్తినోరు బాదుకున్నడుగా. అగో.. ఆ నాయకునితోని సదరు నేత జట్టు కట్టిండట. ఈ మధ్య ఎటుపోయినా ఇద్దరూ అతుక్కపోయి తిరుగుతున్నరట. ముచ్చట్లు పెడుతున్నరట. మున్షీ మేడమ్‌కు షికాతి చేసిండ్రట. వీళ్ల పోకడను చూసే ముఖ్యనేత తెగ ఇబ్బందితో ఉన్నడని జనం అనుకుంటున్నరు.

### చైనా బ్రదర్స్ కుర్సీ కిరికిరి

ఆ.. ఇద్దరు బ్రదర్స్‌కు చైనా బ్రదర్స్ అని పేరుంది. చైనా సరుకుకు తక్కువ ధరే కానీ ఎప్పుడూ సక్కగ పని చేయవు. వీళ్లు అంతేనటా. డబుల్ ఇంజిన్ లెక్క ఉండి అభివృద్ధి చేస్తరనుకుంటే చైనా ఇంజిన్ల లెక్క తయ్యారయింండ్రట వారు. వారిలో ఒకరు అమాత్య పదవిలో ఉండగా.. ఇంకోకరు ఆ మాత్రం పదవి నాకు రాదా? అని ఎదురుచూస్తున్నడట. వీళ్ల సంగతి పసిగట్టిన ముఖ్యనేత బర్రెకు ఎగేత్తన్నడట.. దూడెకు సగేత్తన్నడట. ఇక అప్పటి నుంచి అన్న మొహం తమ్ముడు, తమ్ముడి మొహం అన్న జూసుడు లేదట. అమాత్య కూటంలో ఇద్దరన్నదమ్ములు గుత్పలు పట్టుకునే కాడికి వచ్చింది. 'ఇద్దరిద్దరు పంచాయితీల పడి మమ్ములను మర్సిపోతున్నరు' అని అంటున్నరు నియోజకవర్గం ప్రజలు.

# పచ్చదనంలో ప్రమాద ఘంటికలు




కొలంబియాలోని కాలీలో 2024 అక్టోబర్ 28న జరిగిన జీవవైవిధ్య సదస్సులో ఐయూసీఎన్ (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) తన మొదటి ప్రపంచ వృక్ష అధ్యయన నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలోని 38 శాతం వృక్షజాతులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయని తన 'రెడ్ లిస్ట్'లో తెలిపింది. ప్రతి మూడింటిలో ఒక వృక్షజాతి అంతర్ధానమయ్యే పరిస్థితి దాపురించడం జీవజాతులన్నింటినీ పెను ప్రమాదంలో పడవేయబోతున్నది. పక్షి, జంతు, సరీసృప, ఉభయచర జాతుల కంటే ఎక్కువ వృక్షజాతులు నశించే ప్రమాదం పొంచి ఉండటం తీవ్రంగా ఆందోళన కలిగించే పరిణామం. దాదాపు 38 శాతం వృక్షజాతులు అంతరించనున్నాయనే ఐసీయూఎన్ 'రెడ్ లిస్ట్' జీవవైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు జరుగబోయే విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్టు చూపుతున్నది.

**అడవుల వినాశనం మానవజాతికి మరణశాసనం**

**డొరాతీ స్టాంగ్**

1948లో స్థాపించిన ఐయూసీఎన్ సంస్థ ప్రకృతి పరిరక్షణ, సహజవనరుల సమర్థ వినియోగంపై అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి స్థితిని, దాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఇది కృషి చేస్తున్నది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సమాచార సేకరణ, విశ్లేషణ, పరిశోధన తదితర అంశాలపై జరిగే సమావేశాల్లో పాల్గొని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థలకు దిశానిర్దేశం చేస్తుంది. ఈ సంస్థ అక్టోబర్ 28న విడుదల చేసిన రెడ్ లిస్ట్ ఇప్పుడు పర్యావరణ శాస్త్రవేత్తలను, ప్రకృతి ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తున్నది. మొత్తం 47,282 వృక్షజాతులపై మదింపు జరుగగా.. 16,425 జాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నట్టు తేలింది. అలాగే ఈ విధ్వంసం బారినపడ్డ వృక్షాల సంఖ్య, అంతరించిపోయే పక్షి, జంతు, సరీసృప, ఉభయచర జాతుల సంఖ్యకు రెండింతలకు పైగా ఉండటం గమనార్హం. భూగోళ పర్యావరణ వ్యవస్థలో చెట్ల పాత్ర ఎంతో కీలకమైనది. అవి బతుకుతున్నాయడం కంటే మనల్ని బతికిస్తున్నాయనడం ఉత్తమం. భూమిపై జీవం వర్ధిల్లడానికి, కోట్లాది మంది (1600 కోట్లు) మానవుల ప్రాణాలకు, వారి జీవనోపాధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా వృక్షాలు దోహదపడుతున్నాయి. 2020లో ప్రపంచ అటవీ విస్తీర్ణం 4.06 బిలియన్ హెక్టార్లు (1000 కోట్ల ఎకరాలు)గా ఉంది. మొత్తం భూ విస్తీర్ణంలో ఇది 31 శాతం. ఇందులో 54 శాతం కేవలం ఐదు దేశాల్లో (బ్రెజిల్, కెనడా, చైనా, రష్యా, అమెరికా) ఉంది. అటవీ విస్తీర్ణం పరంగా రష్యాది ప్రథమ స్థానం. 2009లో మూడింట రెండొంతుల అటవీ విస్తీర్ణం 10 దేశాల్లోనే ఉండేది. అవి బ్రెజిల్, కెనడా, చైనా, రష్యా, అమెరికా, ఆస్ట్రేలియా, కాంగో, భారత్, ఇండోనేషియా, పెరూ. 2023లో ప్రపంచం 6.37 మిలియన్ హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయింది. 2030 వరకు అటవీ నిర్మూలనను పూర్తిగా అరికట్టాలనే 140 దేశాల లక్ష్యం కంటే ఇది 45 శాతం అధికం కావడం గమనార్హం. వివిధ కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా భూగోళం పెద్ద విస్తీర్ణంలో అటవీ భూమిని కోల్పోతున్నది. ప్రాంతం, దేశాలను బట్టి ఆ కారణాలు మారుతున్నాయి. వ్యవసాయ భూమి విస్తరణ, వివిధ అవసరాలకు చెట్ల నరికివేత, పట్టణీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గనులు, దావానలాలు వాటిలో ప్రధానమైనవి. అటవీ నిర్మూలన భ యంకరమైన వాతావరణ మార్పులకు దారితీస్తుండటం ఇప్పుడు ప్రపంచాన్ని కలవరపరుస్తున్నది. మన దేశంలో పరిస్థితులు ఇంకా దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 వరకు భారత్‌లో అటవీ విస్తీర్ణం 80.0 మిలియన్ హెక్టార్లు(20 కోట్ల ఎకరాలు)గా ఉండేది. ఇది దేశ భూ భాగంలో 21.71 శాతం. అయితే, 2015-2020 మధ్యకాలంలో ఏటా 6,68,000 హెక్టార్ల మేరకు అటవీ నిర్మూలన జరిగింది. దీని వల్ల భారత్ భారీగా అటవీ భూ భాగాన్ని కోల్పోయింది. 2000 సంవత్సరం నుంచి చూసుకుంటే 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని మన దేశం కోల్పోయింది. ఇది ఏడాదికి 6 శాతం. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించడం, పంటల మార్పు, పునర్వనీకరణ, అటవీ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అడవుల విస్తీర్ణం తగ్గిపోవడాన్ని నిరోధించగలవు. వ్యవసాయం కోసం జరిగే భూవిస్తరణను ఇవి అరికడతాయి. తత్ఫలితంగా అడవుల నరికివేత తగ్గిపోతుంది. మనకు ఇప్పుడు అందుబాటులో ఉన్న వ్యవసాయ భూమినే సమర్థవంతంగా వాడుకోవడం, మరింత ఎక్కువ దిగుబడి సాధించడమే పై పద్ధతుల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యపరంగా, కట్టడాల నిర్మాణానికి కలపను వాడకుండా ప్రత్యామ్నాయ వనరులు వినియోగించడం, కాగితపు వాడకానికి చెక్క గుజ్జుకు బదులు వేరే పద్ధతులను అన్వేషించడం లాంటివి చెట్లను రక్షింపగలవు. నరికివేతను పూర్తిగా తగ్గించి, పునర్వనీకరణ అంటే అడవులను తిరిగి పెంచడం అంత సులభమేమీ కాదు, అలాగని అసాధ్యం కూడా కాదు. ఉదాహరణకు, కోస్టారికా ఎప్పుడో కోల్పోయిన వర్షాధార ఉష్ణమండల అడవిలో కొంతభాగాన్ని విజయవంతంగా పునరుజ్జీవింపజేయగలిగింది. అయితే, దీనికి 50 ఏండ్లు పట్టింది. అలాగే పునర్వనీకరణలో భాగంగా 1950 నుంచి ఇప్పటివరకు చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా దక్షిణ కొరియా అటవీ విస్తీర్ణం 35 నుంచి 64 శాతానికి పెరిగింది. లక్ష్యాలను సాధించడానికి దశాబ్దాల సమయం పట్టవచ్చేమో గానీ, సానుకూల ఫలితం మాత్రం తప్పకుండా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన హరితహారం కార్యక్రమం అందుకు చక్కటి ఉదాహరణ. దేశంలో అటవీ విస్తీర్ణం పెంపుదలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ), డౌన్ టు ఎర్త్ నివేదిక ప్రకారం.. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రంలో 7 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన 'హరితహారం' కార్యక్రమమే దీనికి ప్రధాన కారణం. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన హరితహారం కార్యక్రమం అందుకు చక్కటి ఉదాహరణ. దేశంలో అటవీ విస్తీర్ణం పెంపుదలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ), డౌన్ టు ఎర్త్ నివేదిక ప్రకారం.. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రంలో 7 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన 'హరితహారం' కార్యక్రమమే దీనికి ప్రధాన కారణం. ఈ కార్యక్రమం కింద గత తొమ్మిదేండ్లలో (2015-2023) 273 కోట్ల మొక్కలు నాటారు. అంతేకాదు, తెలంగాణలో పుట్టి దేశవ్యాప్తంగా ఎంతో పేరు తెచ్చుకున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 19.5 కోట్ల మొక్కలను నాటడం ఒక రికార్డు. రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన ఈ కార్యక్రమం దేశంలోని ప్రతీమూలకు చేరింది. సెలబ్రిటీలందరూ దీనిలో భాగస్వాములయ్యారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కింద కొంతమంది ప్రముఖులు అడవులను దత్తత తీసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో ఐయూసీఎన్ రెడ్ లిస్ట్‌ను ఇప్పుడు భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు మరో హెచ్చరికగా చూడాల్సిన అవసరమున్నది. 2030లోపు అటవీ నిర్మూలనను పూర్తిగా అరికట్టాలనే 140 దేశాల సంకల్పం నెరవేరే పరిస్థితులు కనిపించడం లేదు. అంతర్జాతీయంగా అందుకు కావాల్సిన చిత్తశుద్ధి కొరవడటమే అందుకు కారణం. అటవీ నిర్మూలనను అరికట్టే దిశగా కొంతమేరకు వృద్ధి కనిపిస్తున్నా, రెడ్ లిస్ట్ ప్రకారం చూస్తే అది ఏ మాత్రం సరిపోదు. ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలి. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్రణాళికలను కఠినంగా అమలు చేయాలి. ఐయూసీఎన్ రెడ్ లిస్ట్‌లో ఉన్న వృక్షజాతులను పరిరక్షించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రపంచ దేశాలు మేల్కొని ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ సంస్థలతో చర్చించాలి. తగు చర్యలను సత్వరమే చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న అడవులను కాపాడేందుకు వాటిని జాతీయ పార్కులుగా, రిజర్వ్ ఫారెస్టులుగా ప్రకటించాలి. తద్వారా చెట్ల నరికివేత ఆగుతుంది. అదే సమయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలి. గ్రీన్ ఇండియా చాలెంజ్ లాంటి కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా రావాల్సిన అవసరమున్నది. సమాజాన్ని, స్వచ్ఛంద సంస్థలను, వివిధ సంఘాలను, కార్పొరేట్ కంపెనీలను, సెలబ్రిటీలను అందులో భాగస్వాములను చేయాలి. సామాజిక అడవుల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలి. మనిషి నివసించడానికి, జీవించడానికి ఒకవేళ మరో గ్రహం అనుకూలంగా ఉందంటే.. దానర్థం భూమిని నిర్జీవంగా వదిలేయాలని కాదు. ఈ పుడమిపై ఉన్న జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రతీ మానవుడి విధి. భూమి తనంతట తాను నిర్జీవమయ్యే పరిస్థితి రావడానికి ఇంకా కొన్ని వందల కోట్ల సంవత్సరాలు ఉన్నప్పటికీ, మానవ తప్పిదాల వల్ల అది నేడో రేపో అనే స్థితికి వచ్చింది. ఈ భూమిపైనున్న అన్ని జీవరాశులకు సమాన హక్కులున్నాయి. మానవులకు ఎంత హక్కుందో చెట్టు, పుట్ట, జంతువుకు అంతే హక్కుంది. వాటికి లేనిది మనిషికున్నది మేధస్సు మాత్రమే. తమ ఆవాసాన్ని కాపాడుకోవడానికి ఆ మేధస్సును వాడుకోవాలే గాని, నాశనం చేయడానికి కాదు. ఒక జాతి తప్పు మరో జాతికి మరణ శాసనాన్ని రాయకూడదు. దీన్ని గుర్తెరిగి మేలుకున్నప్పుడే మానవుడు తన బాధ్యతను నెరవేర్చినవాడవుతాడు.

# ఉగ్రవాదులను చంపకూడదు పట్టుకుని దాడులపై ప్రశ్నించాలి ఫరూక్ అబ్దుల్లా



జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులను చంపకూడదని అన్నారు. ఇటీవల ఉగ్రదాడులు పెరుగడం వెనుక సూత్రధారులను గుర్తించడం కోసం ఉగ్రవాదులను హతమార్చడం కంటే వారిని పట్టుకోవాలని శనివారం సూచించారు. పట్టుకున్న ఉగ్రవాదులను విచారించడం ద్వారా ఈ దాడులు నిర్వహించే విస్తృత నెట్‌వర్క్‌లు, మాస్టర్‌మైండ్స్ గురించి తెలుస్తుందని అన్నారు. కాగా, బుద్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై దర్యాప్తు జరుపాలని ఫరూఖ్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వం ఏర్పడగానే ఇలా ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించిన వ్యక్తులే ఇలా చేశారా అనే సందేహం ఉంది. వాళ్లను (ఉగ్రవాదులను) పట్టుకుంటే ఇలా ఎవరు చేస్తున్నారో తెలుస్తుంది. అందుకే వారిని చంపకూడదు. వారిని పట్టుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో అడగాలి. ఒమర్ అబ్దుల్లాను అస్థిరపరిచేందుకు ప్రయత్నించే ఏజెన్సీ ఉందో లేదో చెక్ చేయాలి' అని మీడియాతో అన్నారు. ఉగ్రదాడుల వెనుక పాకిస్థాన్ ప్రమేయం ఉందా లేదా అన్నది కూడా దర్యాప్తులో తెలుస్తుందని స్పష్టం చేశారు. అయితే ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com